డాక్టరేట్ నరసింహన్‌కు ఘన సన్మానం

కాంగ్రెస్ నగర కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, కంటోన్మెంట్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ నరసింహన్ కన్నన్‌కు పుణెలోని అమెరికా ఇంటర్నేషనల్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆదివారం బొల్లారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసింహన్‌ను కంటోన్మెంట్ మైనార్టీ సెల్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోసఫ్, సన్నీ, భవాని సుందర్ రాజన్, మహిళా నాయకురాలు జెన్నీఫర్ ఆర్లాండ్, దివ్య, నసీర్, తసీన్, శేమీ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం, ఫిబ్రవరి 18

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 :పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆల్ ఇండియా పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ రామారావు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సిటీ డివిజన్ సమావేశం ఆదివారం అశోక్‌నగర్‌లో సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జలాలుద్దీన్, సిటీ డివిజన్ అధ్యక్షుడు ఓంప్రకాశ్, కార్యదర్శి కృష్ణభగవాన్, పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధానకార్యదర్శి మధు పాల్గొన్నారు.

నేటి నుంచి కుస్తీ పోటీలు

కార్వాన్, ఫిబ్రవరి 18: ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే శివాజీ కేసరి టైటిల్ 11వ కుస్తీ పోటీలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు గోవర్ధన్ పహిల్వాన్ తెలిపారు. 400 మందికి పైగా మల్లయోధులు తమ పేర్లను ఆదివారం స్టేడియం ప్రాంగణం లో నమోదు చేసుకున్నారు. రాజలింగ య్య కబడ్డీ స్టేడియంలో 19వ తేదీ నుండి 21 మంగళవారం రాత్రి వరకు నిర్వహించే పోటీల్లో టైటిల్ పోరు 21న రాత్రికి ఉంటుందని నిర్వాహకు లు తెలిపారు. జూనియర్ కేటగిరీలో 32 – 46 కేజీలు, సీనియర్ కేటగిరిలో 50 – 80 , సూపర్ వెయిట్ విభాగంలో 86 నుంచి ఆ పైన బరువున్న వారు పోటీ పడతారు. బాలికల కోసం 40–45 తో పాటు 50–55 కేజీల విభాగంలో పోటీ ఉంటుంది. బాల కేసరి టైటిల్ కోసం 50–55 కేజీల వారు అర్హులు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ టైటిల్ కోసం 75–100 కేజీల అర్హత.. కాగా మల్లయోధులు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కుస్తీ పోటీల నిర్వాహకులు వినోద్, నితేష్, రాము, నాగేశ్, రోహిత్ పాల్గొన్నారు.

సమ్మక్క, సారక్కకు నెలువెత్తు బంగారం

సికింద్రాబాద్ మోండ మార్కెట్ ప్రాంతంలో సమ్మక్క–సారక్క జాతరలో భాగంగా పెద్ద సంఖ్యలో భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడానికి నిలువెత్తు (బంగారం) బెల్లంను కొనుగోలు చేయడానికి తూకం వేయించుకుంటున్నారు. ఈ తూకం వేయించుకోవడానికి పిల్లలు, పెద్దలు వారి కుటుంబ సభ్యులతో కలిసి బెల్లం కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో సందడిగా మారింది. ఈ దృశ్యాన్ని 'నమస్తే తెలంగాణ' తమ కెమెరాలో బంధించింది.

లక్ష్యం వైపు ముందుకు సాగాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 : ఆత్మవిశ్వాసంతో లక్ష్యం వైపు ముందుకు సాగాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విద్యార్థులకు సూచించారు. బంధన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ' కళలు.. సంస్కృతి ' పై వ్యాసరచన, డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఆదివారం అశోక్ నగర్‌లోని నగర కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం విచ్చేసి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బంధన్ అకాడమీ వ్యవస్థాపకురాలు వనిత పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ కోదండరాం

రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన అనిల్‌కుమార్ యాదవ్‌ను ఆదివారం 'స్వామి వివేకానంద సొసైటీ ఫర్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొడిమల మహేందర్‌కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి 18

ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

తిరుమలగిరిలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ జీవకన్ తదితరులు

బొల్లారం, ఫిబ్రవరి 18: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి పుట్‌బాల్ క్రీడా మైదానంలో యూనిటీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం పుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ జీవకన్, బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ లూయిస్ అరుణ్‌రాజ్, ప్రెసిడెంట్ ఎడ్వర్ట్ జాచారియస్, ప్రధాన కార్యదర్శి మైఖేల్ అబ్రాహం, కోశాధికారి రేమండ్ హర్‌ఫుడ్ తదితరులు పాల్గొన్నారు.

25, 26 తేదీల్లో అఖిల భారత విద్యార్థి సదస్సు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 18: జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25, 26వ తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత విద్యార్థి సదస్సును జయప్రదం చేయాలని భారత్ బచావో జాతీయ వైస్ చైర్మన్ డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ పిలుపునిచ్చారు. ఈ సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ జిల్లాల్లో ప్రచారం చేసేందుకు బృందం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సోమయ్య, జంజెర్ల రమేశ్, ఆజాద్, యాదగిరి, లక్ష్మణ్, తాళ్ల అజయ్, సుమంత్, ఉదయ్, శ్రవణ్, గణేశ్, సనత్, నాగరాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మారావును కలిసిన జీహెచ్ఎంసీ డీసీ

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 18: జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సుభాష్‌రావు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ కార్యకలాపాలు ప్రజలకు అందుబాటులో నిలపాలని, తాము సాధించిన నిధులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. సికింద్రాబాద్ సర్కిల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరం చేసి, ఆదర్శ సర్కిల్‌గా పేరు తెచ్చుకోవాలన్నారు.

నేడు సాయన్న ప్రథమ వర్ధంతి

కంటోన్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న (ఫైల్)

కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 : అకాల మరణం చెందిన కంటోన్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న ప్రథమ వర్ధంతి సోమవారం కార్ఖానాలో జరుగనున్నది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతోపాటు భారీ ఎత్తున ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత తెలిపారు. గత ఏడాది ఫిబ్రవరిలో అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం సాయన్న ఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే లాస్యనందిత వెల్లడించారు.

బోయిగూడలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు



గ్యార్వీ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు, నిర్వాహకులు

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 18 : బోయిగూడలోని కళారంగ్ కాలనీలో ఉన్న 'గౌస్–ఏ–పాక్' చిల్లా వద్ద ఆదివారం 31వ వార్షికోత్సవాలు, గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు నిర్వహించారు. 10వ నంబర్ ప్లాట్ ఫామ్ వద్ద ఉన్న దర్గా నుంచి ఒంటెలపై పవిత్ర జెండాను ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం నిర్వాహకులు మహ్మద్ అస్లమ్, ఉమరుద్దీన్, జావెద్‌ల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్ఎస్ ఇన్‌చార్జి జి.పవన్‌కుమార్ గౌడ్, నాయకులు కే.లక్ష్మీపతి హాజరయ్యారు. బస్తీ అధ్యక్షుడు మహ్మద్ గౌస్, ఉమరుద్దీన్, అల్తాఫ్, మూర్తుజా, విజయ్, గౌసియా బేగం, కళావతి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుస్తులు అందజేత

నిరాశ్రయులకు దుస్తులు అందజేసిన స్కై ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు పావని

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 18 : పద్మారావు నగర్‌కు చెందిన 'స్కై ఫౌండేషన్' ఆధ్వర్యంలో రోడ్ల పక్కన ఉంటున్న వృద్ధులను, అబాగ్యులను, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి వారికి దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఆదివారం సభ్యులతో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో వ్యాన్‌లో తిరుగుతూ దుస్తులు, బిస్కెట్లు, తాగునీటి ప్యాకెట్లను, అనారోగ్యంతో ఉన్న వారికి కట్టుకట్టి, ప్రథమ చికిత్స అందించి మందులను కూడా అందజేశామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. ప్రతి నెల రెండు, 4వ ఆది వారాల్లో అన్నదానం చేస్తున్నామన్నారు.

ఘనంగా భాగ్యరెడ్డివర్మ వర్ధంతి



భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఓయూ విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 18: జీవితమంతా దళితుల అభ్యున్నతికి కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ 85వ వర్ధంతిని ఉస్మానియా యూనివర్సిటీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఓయూ అధ్యక్షుడు నామ సైదులు ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. నేటి తరానికి భాగ్యరెడ్డివర్మ ఆదర్శనీయుడని కొనియాడారు. ఉద్యమకారుడిగా, హక్కుల కార్యకర్తగా, రచయితగా, పాత్రికేయుడిగా, సంఘ సంస్కర్తగా, బహుముఖ ప్రజ్ఞాశీలిగా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నెల్లి సత్య, దుర్గం వినోద్, కరుణాకర్, గోవర్ధన్, హరికృష్ణ, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

లాల్‌బజార్‌లో లేబర్ కార్డులు పంపిణీ

కార్మికులకు లేబర్‌కార్డులు అందజేస్తున్న బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్‌కుమార్

బొల్లారం, ఫిబ్రవరి 18: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి లాల్‌బజార్‌లో ఆదివారం బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, శంకర్, రఘు, మధు, భాష, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి న్యాయం చేసేందుకు కృషి

హుస్సేన్ సాగర్ నాలా నిర్మాణంలో భాగంగా ఇల్లు కూలిపోయిన బాధితుడికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని అన్నారు. సబర్మతి నగర్‌కు చెందిన రాజు ఇల్లు నాలా నిర్మాణం వలన కూలిపోయింది. ఆదివారం కార్పొరేటర్ రాజు ఇంటి వద్ద పరిశీలించారు. బాధితుడు తమకు న్యాయం చేయాలని కార్పొరేటర్‌కు వినతి పత్రం ఇచ్చారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి 18

మరిచిపోలేని రోజు

ఫిబ్రవరి 18 మరిచిపోలేని రోజు అని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టిన రోజు ఢిల్లీలో తమను అరెస్ట్ చేసి పీఎస్‌లో పెట్టిన విషయాన్ని గు ర్తు చేశారు. ఉద్యమ నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్, సబ్బండ వర్గాలు, న్యాయవాదులు ఐక్యంగా ఉండటం వల్లనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. –కవాడిగూడ, ఫిబ్రవరి18

ఓయూ పూర్వ విద్యార్థులు సమస్యలపై దృష్టి పెట్టాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 18: ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం ఇటీవల అనేక సన్మానాలు, సదస్సులు నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాలను తాము స్వాగతిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య అన్నారు. వీటితో పాటు ఓయూలో దీర్ఘకాలంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే బాగుంటుందని చెప్పారు. సమస్యలను ఓయూ వీసీ తోపాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి పాటుపడాలని కోరారు. గత పదిహేనేండ్లుగా ఓయూలో అధ్యాపక నియామకాలు లేకపోవడంతో తీవ్రమైన అధ్యాపకుల కొరత ఉందని, దాంతో విద్యార్థులు నాణ్యమైన విద్య పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు గత రెండేళ్లుగా ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ ఏకపక్షంగా అన్ని కోర్సుల ఫీజులను కొన్ని రెట్లు పెంచారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫెలోషిప్‌ల సంఖ్యను తగ్గించివేసిందని, రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడంలేదని వాపోయారు. పూర్వ విద్యార్థుల నుంచి రూ. కోట్లను విరాళాలుగా సేకరించి, వివిధ అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పుకుంటున్న సంఘం నాయకులు ఆ నిధుల నుంచి పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య

త్రినాథ్‌రావుకు సన్మానం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18:అంతర్జాతీయ గానకళారత్న చింతలపూడి త్రినాథ్‌రావుకు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆదివారం త్యాగరాయగానసభలో సన్మానించారు. మల్లెల కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు మల్లెల వసుంధర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అతిథులుగా వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ డాక్టర్ వంశీరామరాజు, వి.రవిబాబు, మోటివేషన్ స్పీకర్ తనికెళ్ల రామకృష్ణ, శ్రీరామసాంస్కృతిక సేవా సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ హాజరయ్యారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU
I.A.No. 102/2020
IN
O.S.No. 41/2020

Between:
Nissankararao Sailaja ...Petitioner/Plaintiff
AND
1.Koduru Seshu and 3 Others ...Respondents/Defendants

To
R.4 Pandalaneni Rani, W/o. Late Sekhar, Hindu, Aged about 52 years, R/o. D.No. 27/260, Old Ramannapeta, Machilipatnam, Krishna District.

పై **I.A.No. 102/2020 in O.S.No. 41/2020**లో రెస్పాండెంట్ నెం.4 అయిన మీకు నోటీసు నిమిత్తం ది.04-04-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది.04-04-2024న ఉదయం గం.10-30లకు స్వయముగా గాని, లేక వారి వకీలు ద్వారా గారి పై తెల్పిన కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 04-04-2024న
ఉయ్యూరు
ది. 8-02-2024

ఇట్లు : టి. చంటిబాబు, అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.
సెల్ నెం. 9393534130

ఆకట్టుకున్న కూచిపూడి నాట్యప్రదర్శన

రవీంద్రభారతి, ఫిబ్రవరి18 : తెలంగాణ ప్రభుత్వం, భాషాసాంస్కృతిక శాఖ, అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రామామృతం కూచిపూడి నృత్య ప్రదర్శన రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఆదివారం నాట్యగురువు ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలోని శిష్యబృందంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాట్యగురు వు పద్మశ్రీ కళాకృష్ణ, నాట్యగురువు అనుపమ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి నాట్యప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమం లో నాట్యగురువులు, కళాప్రియులు, అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో చదివితే.. ఉజ్వల భవిష్యత్ మీదే..

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఫిబ్రవరి18 : క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌లోని దేవునితోట ప్రాంగణంలో ముషీరాబాద్‌లోని రేడియంట్ హైస్కూల్ 60వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ప్రత్యేక గుర్తింపు రావాలంటే విద్యార్థులు చిన్ననాటి నుంచే బాగా చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి ఉట్టిపడే విధంగా నిర్వహించిన కళా ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, రేడియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ అన్వరుల్లా ఉస్సేనీ, ప్రిన్సిపాల్ సయ్యద్ అహ్మద్ భక్తీయార్, ఉపాధ్యాయులు మంజుశ్రీ, ఆస్రా ఫాతిమా, అనీసా పాల్గొన్నారు.

కళా ప్రదర్శనలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU
O.S.No. 41/2020

Between:
Nissankararao Sailaja ...Plaintiff
AND
1.Koduru Seshu and 3 Others ...Defendants

To
D.4 Pandalaneni Rani, W/o. Late Sekhar, Hindu, Aged about 52 years, R/o. D.No. 27/260, Old Ramannapeta, Machilipatnam, Krishna District.

పై **O.S.No. 41/2020**లో డిఫెండెంట్ నెం.4 అయిన మీకు నోటీసు నిమిత్తం ది.04-04-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది.04-04-2024న ఉదయం గం.10-30లకు స్వయముగా గాని, లేక వారి వకీలు ద్వారా గారి పై తెల్పిన కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 04-04-2024న
ఉయ్యూరు
ది. 8-02-2024

ఇట్లు : టి. చంటిబాబు,
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.
సెల్ నెం. 9393534130